## :: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

### :: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – **30.09.2021** ::

:: గానం : పద్మభూషణ్ – డా॥ నూకల చినసత్యనారాయణ – ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు ::

**01.** పల్లవి :

ఎక్కడి నరకము ఎక్కడి మృత్యువు మాకు ।
దక్కిన నీ దివ్య నామామృతము చూరగొంటిమి ॥ ॥ ఎక్కడి ॥

**02.** చరణం :

తమితో శ్రీపతి దాసులఁ జేరినప్పుడే ।
యమకింకర భయము లణఁగిపోయే ।
జమళి నీ ఆయుధ లాంఛనము మోచినప్పుడే ।
అమరఁ కాలదండము లవియెల్లఁ బొలిసె ॥ ॥ ఎక్కడి ॥

**03.** చరణం :

మును నీ నగరిత్రోవ మొగమైన యప్పుడే ।
ఘనయామ్య మార్గము కట్టు వడియే ।
వొనర నీ తిరుపతి ఒకరాత్రి యున్నపుడే ।
కనలు కాలసూత్రాది ఘాతలెల్లఁ పూడె ॥ ॥ ఎక్కడి ॥

**04.** చరణం :

యొడరై నీ మంత్రజపము ఎంచుకొన్న యపుడే ।
కడుఁ చిత్రగుప్తుని లెక్కలు గడచే ।
వడిగా వేంకటేశ్వర మీ శరణనఁగా ।
అడరి వైకుంఠము మాయరచేత నిలిచె ॥ ॥ ఎక్కడి ॥

\- - -